StudentBounty.com

Test Paper : **III**

Test Subject : **POLITICAL SCIENCE**

Test Subject Code : **A-19-03**

Test Booklet Serial No. : ____________________

OMR Sheet No. : ____________________

Hall Ticket No. | | | | | | | | | |

(Figures as per admission card)

**Name & Signature of Invigilator**

Name : ____________________ Signature : ____________________

**Paper : III**
**Subject : POLITICAL SCIENCE**

Time : 2 Hours 30 Minutes Maximum Marks : 150

Number of Pages in this Booklet : **32** Number of Questions in this Booklet : **75**

### Instructions for the Candidates

1. Write your Hall Ticket Number in the space provided on the top of this page.
2. This paper consists of seventy five multiple-choice type of questions.
3. At the commencement of examination, the question booklet will be given to you. In the first 5 minutes, you are requested to open the booklet and compulsorily examine it as below :
   (i) To have access to the Question Booklet, tear off the paper seal on the edge of this cover page. Do not accept a booklet without sticker-seal and do not accept an open booklet.
   (ii) **Tally the number of pages and number of questions in the booklet with the information printed on the cover page. Faulty booklets due to pages/questions missing or duplicate or not in serial order or any other discrepancy should be got replaced immediately by a correct booklet from the invigilator within the period of 5 minutes. Afterwards, neither the Question Booklet will be replaced nor any extra time will be given.**
   (iii) After this verification is over, the Test Booklet Number should be entered in the OMR Sheet and the OMR Sheet Number should be entered on this Test Booklet.
4. Each item has four alternative responses marked (A), (B), (C) and (D). You have to darken the circle as indicated below on the correct response against each item.
   **Example** : (A) (B) ● (D)
   where (C) is the correct response.
5. Your responses to the items are to be indicated in the **OMR Sheet given to you**. If you mark at any place other than in the circle in the Answer Sheet, it will not be evaluated.
6. Read instructions given inside carefully.
7. Rough Work is to be done in the end of this booklet.
8. If you write your name or put any mark on any part of the OMR Answer Sheet, except for the space allotted for the relevant entries, which may disclose your identity, you will render yourself liable to disqualification.
9. You have to return the test question booklet and OMR Answer Sheet to the invigilators at the end of the examination compulsorily and must not carry it with you outside the Examination Hall.
10. **Use only Blue/Black Ball point pen.**
11. **Use of any calculator or log table etc., is prohibited.**
12. **There is no negative marks for incorrect answers.**

### అభ్యర్థులకు సూచనలు

1. ఈ పుట పై భాగంలో ఇవ్వబడిన స్థలంలో మీ హాల్ టికెట్ నంబరు రాయండి.
2. ఈ ప్రశ్న పత్రము డెబ్బైఐదు బహుళైచ్ఛిక ప్రశ్నలను కలిగి ఉంది.
3. పరీక్ష ప్రారంభమున ఈ ప్రశ్నాపత్రము మీకు ఇవ్వబడుతుంది. మొదటి ఐదు నిమిషములలో **ఈ ప్రశ్నాపత్రమును తెరిచి కింద తెలిపిన అంశాలను తప్పనిసరిగా సరిచూసుకోండి.**
   (i) ఈ ప్రశ్న పత్రమును చూడడానికి కవర్‌పేజి అంచున ఉన్న కాగితపు సీలును చించండి. స్టిక్కర్ సీలులేని మరియు ఇదివరకే తెరిచి ఉన్న ప్రశ్నాపత్రమును మీరు అంగీకరించవద్దు.
   (ii) **కవరు పేజి పై ముద్రించిన సమాచారం ప్రకారం ఈ ప్రశ్నపత్రములోని పేజీల సంఖ్యను మరియు ప్రశ్నల సంఖ్యను సరిచూసుకోండి. పేజీల సంఖ్యకు సంబంధించి గానీ లేదా సూచించిన సంఖ్యలో ప్రశ్నలు లేకపోవుట లేదా నిజప్రతి కాకపోవుట లేదా ప్రశ్నలు క్రమపద్ధతిలో లేకపోవుట లేదా ఏవైనా తేడాలుండుట వంటి దోషపూరితమైన ప్రశ్న పత్రాన్ని వెంటనే మొదటి ఐదు నిమిషాల్లో పరీక్షా పర్యవేక్షకునికి తిరిగి ఇచ్చివేసి దానికి బదులుగా సరిగ్గా ఉన్న ప్రశ్నపత్రాన్ని తీసుకోండి. తదనంతరం ప్రశ్నపత్రము మార్చబడదు అదనపు సమయం ఇవ్వబడదు.**
   (iii) పై విధంగా సరిచూసుకొన్న తర్వాత ప్రశ్నాపత్రం సంఖ్యను OMR పత్రము పై అదేవిధంగా OMR పత్రము సంఖ్యను ఈ ప్రశ్నాపత్రము పై నిర్దిష్టస్థలంలో రాయవలెను.
4. ప్రతి ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ ప్రతిస్పందనలు (A), (B), (C) మరియు (D) లుగా ఇవ్వబడ్డాయి. ప్రతిప్రశ్నకు సరైన ప్రతిస్పందనను ఎన్నుకొని కింద తెలిపిన విధంగా OMR పత్రములో ప్రతి ప్రశ్నా సంఖ్యకు ఇవ్వబడిన నాలుగు వృత్తాల్లో సరైన ప్రతిస్పందనను సూచించే వృత్తాన్ని బాల్ పాయింట్ పెన్‌తో కింద తెలిపిన విధంగా పూరించాలి.
   **ఉదాహరణ** : (A) (B) ● (D)
   (C) సరైన ప్రతిస్పందన అయితే
5. ప్రశ్నలకు ప్రతిస్పందనలను ఈ ప్రశ్నపత్రముతో ఇవ్వబడిన OMR పత్రము పైన ఇవ్వబడిన వృత్తాల్లోనే పూరించి గుర్తించాలి. అలాకాక సమాధాన పత్రంపై వేరొక చోట గుర్తిస్తే మీ ప్రతిస్పందన మూల్యాంకనం చేయబడదు.
6. ప్రశ్న పత్రము లోపల ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.
7. చిత్తుపనిని ప్రశ్నపత్రము చివర ఇచ్చిన ఖాళీస్థలములో చేయాలి.
8. OMR పత్రము పై నిర్ణీత స్థలంలో సూచించవలసిన వివరాలు తప్పించి ఇతర స్థలంలో మీ గుర్తింపును తెలిపే విధంగా మీ పేరు రాయడం గానీ లేదా ఇతర చిహ్నాలను పెట్టడం గానీ చేసినట్లయితే మీ అనర్హతకు మీరే బాధ్యులవుతారు.
9. పరీక్ష పూర్తయిన తర్వాత మీ ప్రశ్నపత్రాన్ని మరియు OMR పత్రాన్ని తప్పనిసరిగా పరీక్షపర్యవేక్షకుడికి ఇవ్వాలి. వాటిని పరీక్ష గది బయటకు తీసుకువెళ్లకూడదు.
10. **నీలి/నల్ల రంగు బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి.**
11. **లాగరిథమ్ టేబుల్స్, క్యాలిక్యులేటర్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలగునవి పరీక్షగదిలో ఉపయోగించడం నిషేధం.**
12. **తప్పు సమాధానాలకు మార్కుల తగ్గింపు లేదు.**

StudentBounty.com

StudentBounty.com

# POLITICAL SCIENCE

# రాజనీతి శాస్త్రము

## Paper – III

## పేపర్ – III

**1.** This consists of two lists of statements and the candidate has to match an item in one list with an item in the other by choosing the correct code :

| List I (Name of book) | List II (Name of Author) |
|---|---|
| I. *Negotiating for India* | 1. Strobe Talbott |
| II. *Engaging India* | 2. J.N. Dixit |
| III. *My South Block Years : Memoirs of a Foreign Secretary* | 3. Stephen P. Cohen |
| IV. *India : Emerging Power* | 4. Jagat S. Mehta |

**Code :**

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 3 | 2 | 4 |
| (B) | 4 | 1 | 2 | 3 |
| (C) | 1 | 2 | 4 | 3 |
| (D) | 3 | 2 | 1 | 4 |

**2.** Which among the following is not an element of the International System, according to the International Society theorists ?

(A) Power and national interest

(B) Rules, procedures and international law

(C) Constructing scientific laws of International Relations

(D) Universal Human Rights and one world for all

**1.** సరియైన కోడును గుర్తించడం ద్వారా I వ పట్టికలోని అంశాలను II వ పట్టికలోని అంశాలతో జతపరచండి

| I వ పట్టిక (పుస్తకం పేరు) | II వ పట్టిక (రచయిత) |
|---|---|
| I. నెగోషియేటింగ్ ఫర్ ఇండియా | 1. స్ట్రోబ్ టాల్‌బాట్ |
| II. ఎంగేజింగ్ ఇండియా | 2. జె.యన్. దీక్షిత్ |
| III. మై సౌత్ బ్లాక్ ఈయర్స్ : మెమొర్స్ ఆఫ్ ఎ ఫారిన్ సెక్రటరీ | 3. స్టీఫెన్ పి, కొహెన్ |
| IV. ఇండియా : ఎమర్జింగ్ పవర్ | 4. జగత్‌ఎస్.మెహతా |

కోడ్ :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 3 | 2 | 4 |
| (B) | 4 | 1 | 2 | 3 |
| (C) | 1 | 2 | 4 | 3 |
| (D) | 3 | 2 | 1 | 4 |

**2.** అంతర్జాతీయ సమాజ సిద్ధాంత వేత్తల ప్రకారము ఈ క్రింది వానిలో అంతర్జాతీయ వ్యవస్థ యొక్క అంశవు (element) కానిదేది ?

(A) శక్తి, జాతీయ ప్రయోజనము

(B) నియమాలు, పద్ధతులు మరియు అంతర్జాతీయ చట్టము

(C) అంతర్జాతీయ సంబంధాల శాస్త్రీయ నియమాలను రూపొందించుట

(D) విశ్వవ్యాప్తి మానవ హక్కులు, అందరికి ఒకే ప్రపంచం

StudentBounty.com

**3.** 'Indira Doctrine' in the early 1980s was designed to

(A) Promote friendly relations with China, Soviet Union and the USA

(B) Promote friendly relations with neighbours in South Asia having substantial Indian diaspora

(C) Reflect national consensus not to tolerate external intervention in any South Asian country inimical to Indian interests

(D) Reflect national consensus to promote nuclear advancement to counter Pakistan's initiatives in this regard

**4.** Which is the core assumption of liberal theories of international relations ?

(A) International organisations influence the behaviour of states in international relations

(B) External actors strongly influence the foreign policy of states in international relations

(C) Domestic structures strongly influence the foreign policy identities and interests of states in international relations

(D) Explanations for international outcomes are located outside the state

**3.** 1980 వ దశకం మొదటిలో " ఇండియా డాక్ట్రిన్ [illegible] కొరకు రూపొందించబడింది

(A) చైనా, సోవియట్ యూనియన్ మరియు యు.ఎస్.ఏ. లతో స్నేహ సంబంధాలను పెంపొందించుకోవటం

(B) ఎక్కువ మంది భారతీయులు నివసించే దేశాలైన దక్షిణా ఆసియాలోని ఇరుగు పొరుగు దేశాలతో స్నేహ సంబంధాలను పెంపొందించుకోవటం

(C) భారతదేశ ప్రయోజనాలకు హాని కలిగేవిధంగా ఏ దక్షిణ ఆసియా దేశంలో నయినా జరిగే విదేశీ ప్రమేయానికి వ్యతిరేకంగా జాతీయ ఏకాభిప్రాయం ప్రతిఫలించేలా చూడటం.

(D) ఈ విషయంలో పాకిస్తాన్ యొక్క అణు దూకుడును అడ్డుకోవటానికి జాతీయ ఏకాభిప్రాయం ప్రతిఫలించేలా చూడటం

**4.** అంతర్జాతీయ సంబంధాలకు సంబంధించిన ఉదార వాద సిద్ధాంతాలలో మౌళిక అవగాహన ఏది ?

(A) అంతర్జాతీయ సంబంధాలలో రాజ్యాల ప్రవర్తనను అంతర్జాతీయ సంస్థలు ప్రభావితం చేస్తాయి

(B) అంతర్జాతీయ సంబంధాలలో రాజ్యాల విదేశాంగ విధానాన్ని బహిర్గత పాత్ర ధారులు బలంగా ప్రభావితం చేస్తారు

(C) అంతర్జాతీయ సంబంధాలలో రాజ్యాల విదేశాంగ విధాన ఉనికిని మరియు ప్రయోజనాలను అంతర్గత నిర్మితులు బలంగా ప్రభావితం చేస్తాయి

(D) అంతర్జాతీయ ఫలితాలకు వివరణ, రాజ్యం వెలుపల ఉంటుంది

StudentBounty.com

5. What are the methods by which the pressure groups seek to influence the executive through legislature in a parliamentary government ?
   (A) Bandh, Gherao, Lobbying
   (B) Advice, Administration, Propaganda
   (C) Mass media, Newspapers, Rallies
   (D) Questions, adjournments, call attention motions and vote of censure

6. Which of the following are true of Central Vigilance Commission ?
   I. It was set up in 1964
   II. It is a statutory body
   III. Its mode of receiving complaints is similar to that of the Parliamentary Commission for administration in U.K.
   IV. Its functions are advisory in nature

   **Code** :
   (A) I, III and IV
   (B) I, II, III and IV
   (C) II, III and IV
   (D) I, II and IV

7. Ideology of status quo is characterized by
   I. Preservation of power
   II. Preservation of territorial status
   III. Preservation of peace
   IV. Preservation of imperialism
   (A) I and II are correct
   (B) I and IV are correct
   (C) II and III are correct
   (D) III and IV are correct

5. పార్లమెంటరీ పద్ధతి ఉన్న ప్రభుత్వాలలో కార్యనిర్వహ... ద్వారా శాసన సభను ప్రభావితం చేయటానికి వత్తిడి గణా... అనుసరించే పద్ధతులు ఏమిటి ?
   (A) బంద్, ఘెరావో, లాబీయింగ్
   (B) సలహా, పాలన, ప్రచారం
   (C) ప్రచార మాధ్యమం, వార్తా పత్రికలు, ఊరేగింపులు
   (D) ప్రశ్నలు, వాయిదాలు, సావధాన తీర్మానాలు మరియు అభిశంసన వోటు

6. ఈ క్రింది వాటిలో ఏవి కేంద్ర నిఘా సంఘానికి సంబంధించిన వాస్తవాలు ?
   I. ఇది 1964 లో ఏర్పాటు చేయబడినది
   II. ఇది రాజ్యాంగ సంస్థ
   III. ఇది ఫిర్యాదులు స్వీకరించే పద్ధతి యు.కె.లోని పార్లమెంటరీ కమీషనర్ ఫర్ ఎడ్మినిస్ట్రేషన్ మాదిరిగానే ఉంటుంది
   IV. ఇది నిర్వహించే విధులు సలహా పూర్వక స్వభావం కలిగినవి

   కోడ్ :
   (A) I, III మరియు IV
   (B) I, II, III మరియు IV
   (C) II, III మరియు IV
   (D) I, II మరియు IV

7. యధాస్థితివాద భావజాల లక్షణం
   I. అధికారాన్ని నిలుపు కోవటం
   II. భౌగోళిక హోదాను నిలుపు కోవటం
   III. శాంతిని నిలుపు కోవటం
   IV. సామ్రాజ్యవాదాన్ని నిలుపు కోవటం
   (A) I మరియు II సరియైనవి
   (B) I మరియు IV సరియైనవి
   (C) II మరియు III సరియైనవి
   (D) III మరియు IV సరియైనవి

StudentBounty.com

**8.** Who said that comparing is fundamental to all human thought ?

(A) Alexis de Tocqueville

(B) Max Weber

(C) Aristotle

(D) Plato

**9.** Who coined the term political socialisation ?

(A) Almond Verba

(B) Lucian Pye

(C) H. H. Hyman

(D) David Easton

**10.** "The law, I said, which is the sequel of this and of all that has preceded, is to the following effect, – 'that the wives of our guardians are to be common, and their children are to be common, and no parent is to know his own child, nor any child his parent". Who said this ?

(A) Aristotle

(B) Karl Marx

(C) Plato

(D) Engels

**11.** Which are the positive indices of political development ?

(A) Fragmentation of political parties

(B) Commitment of public services to the ruling party

(C) Popular participation in decision making bodies

(D) Politicization of the armed forces

**8.** అన్ని మానవ ఆలోచనలకు తులనాత్మకత ప్రాథమిక... ఎవరు చెప్పారు ?

(A) అలెక్సిస్ డి టాక్విల్లీ

(B) మాక్స్ వెబర్

(C) అరిస్టాటిల్

(D) ప్లేటో

**9.** రాజకీయ సామాజికీకరణ అనే పదాన్ని మొదటిగా ఉపయోగించినది ఎవరు ?

(A) ఆల్మండ్ వెర్బా

(B) లూసియన్ పై

(C) హెచ్. హెచ్. హైమాన్

(D) డేవిడ్ ఈస్టన్

**10.** ''ఈ చట్టం, ఏదైతే గతంలో జరిగిన వాటి కన్నిటికి పరిణామ ఫలమో, అది ఈ క్రింది ప్రభావాన్ని కల్గి ఉంటుంది అని నేను చెపుతున్నాను– 'మన సంరక్షకుల భార్యలు ఉమ్మడి భార్యలుగా ఉండాలి, వారి పిల్లలు కూడా ఉమ్మడి పిల్లలుగా ఉండాలి, ఏ తండ్రికి తన కొడుకు ఎవరో తెలియకూడదు, ఏ పిల్లవాడికి తన తండ్రి ఎవరో తెలియకూడదు''. ఈ మాటలు అన్నది ఎవరు ?

(A) అరిస్టాటిల్

(B) కార్ల్ మార్క్స్

(C) ప్లేటో

(D) ఏంగెల్స్

**11.** రాజకీయ అభివృద్ధికి సకారాత్మక సూచికలు ఏవి ?

(A) రాజకీయ పార్టీలు ముక్కలు కావటం

(B) అధికార పార్టీకి ప్రభుత్వ సర్వీసులు నిబద్ధత చూపటం

(C) నిర్ణయీకరణకు సంబంధించిన సంస్థలలో ప్రజలు పాల్గొనటం

(D) సైన్యం రాజకీయీకరణం చెందటం

StudentBounty.com

12. "Justice is an ethical standard of virtue in social and public relationship". Who said this ?

(A) Aristotle (B) Rousseau

(C) Plato (D) Laski

13. The statement 'Personal is Political' concerns with

I. Politics of scarcity

II. Politics of gender

III. Politics of confrontation

IV. Politics of liberation

**Codes** :

(A) I and II are correct

(B) II and III are correct

(C) I, II and IV are correct

(D) II and IV are correct

14. Given below are two statements, one labelled as Assertion (A), and the other labelled as Reason (R). In the context of these two statements choose the code that indicates the correct answer.

**Assertion (A)** : Nozic was a libertarian

**Reason (R)** : Nozic assumes that inequalities of wealth and power are the product of individual differences in talent and efforts.

**Codes** :

(A) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are true but (R) is not the correct explanation of (A)

(C) (A) is true but (R) is false

(D) (A) is false but (R) is true

12. ''సామాజిక మరియు ప్రజా సంబంధాలలో న్యాయ
సుగుణానికి సంబంధించిన నైతిక ప్రమాణం'' ఈ మాట
అన్నది ఎవరు ?

(A) అరిస్టాటిల్ (B) రూసో

(C) ప్లేటో (D) లాస్కి

13. ''వ్యక్తిగతమే రాజకీయము'' అన్న ప్రకటన దేనికి సంబంధించినది ?

I. కొరత (scarcity) రాజకీయాలు లేదా అవకాశాలు చాలా తక్కువ ఉన్న రాజకీయలు.

II. స్త్రీ పురుష ఆధిక్యానికి (gender) చెందిన రాజకీయాలు

III. ఎదుర్కొనే లేదా ప్రతిఘటన రాజకీయాలు

IV. స్వేచ్ఛా రాజకీయాలు

**కోడ్స్** :

(A) I మరియు II సరియైనవి

(B) II మరియు III సరియైనవి

(C) I, II మరియు IV సరియైనవి

(D) II మరియు IV సరియైనవి

14. కిందరెండు వివరణలలో ఒకటి ప్రతిపాదన (Assertion –A), రెండవది హేతువు (Reason – R) వీటికి సరియైన కోడును గుర్తించండి.

**ప్రతిపాదన A** : నాజిక్ ఒక నూతన ఉదారవాది (లిబరిటేరియన్)

**హేతువు R** : వ్యక్తులలో శక్తిలోను, ప్రయత్నంలోను ఉండే తేడా వల్ల ఆస్తి, అధికారాలలో అసమానతలు ఉంటాయని నాజిక్ భావించాడు.

**కోడ్స్** :

(A) (A) మరియు (R) రెండూ సరియైనవే అయితే (R) (A) ను సరిగానే వివరిస్తుంది.

(B) (A) మరియు (R) రెండూ సరియైనవే అయితే (R) (A) ను వివరించదు.

(C) (A) వాస్తవము కాని (R) వాస్తవముకాదు

(D) (A) వాస్తవము కాదు కాని (R) వాస్తవము

StudentBounty.com

15. Behavioralism was criticized for

I. Its excessive dependence on theory

II. Its loss of touch with reality

III. Its neglect of role of values in politics

IV. All of the above

**Codes** :

(A) I and II are correct

(B) II and IV are correct

(C) II and III are correct

(D) III and IV are correct

16. Marx's ideas were initially moulded in the company of

(A) Fabians

(B) Syndiclists

(C) Anarchists

(D) Young Hegelians

17. Aristotle's 'Theory of Organic State' is based on

(A) Priority of part over the whole

(B) Separation of part from the whole

(C) Priority of whole over the part

(D) Equal relationship between part and the whole

18. The greatest resistance to scientific management cause from

(A) Workers

(B) Managers

(C) Trade Unions

(D) Human Relationists

15. ప్రవర్తనావాదము ఎందుకు విమర్శించబడిందంటే

I. సిద్ధాంతంపై అది చాలా ఎక్కువగా ఆధారపడింది

II. వాస్తవపరిస్థితితో అది సంబంధం పోగొట్టుకుంది.

III. రాజకీయాలలో విలువల పాత్రను అది విస్మరించింది

IV. పై వన్నీ

కోడ్స్ :

(A) I మరియు II సరియైనవే

(B) II మరియు IV సరియైనవే

(C) II మరియు III సరియైనవే

(D) III మరియు IV సరియైనవే

16. మొదటి మార్క్స్ యొక్క భావాలు ఎవరి సహచర్యంలో రూపుదిద్దుకున్నాయి ?

(A) ఫేబియన్లు

(B) సిండికలిస్టులు

(C) అనార్కిస్ట్‌లు

(D) యంగ్ హెగేలియన్లు

17. అరిస్టాటిల్ యొక్క "అంగాంగి రాజ్య సిద్ధాంతము" దేనిపై ఆధారపడింది.

(A) మొత్తం (whole) కన్నా భాగానికి ప్రాధాన్యత

(B) మొత్తం నుండి, భాగాన్ని విడదీయటం

(C) భాగం కన్నా మొత్తానికి ప్రాధాన్యత

(D) మొత్తం మరియు భాగాలకు సమాన సంబంధము.

18. శాస్త్రీయ నిర్వహణకు తీవ్రమైన వ్యతిరేకత వచ్చినది

(A) కార్మికులనుంచి

(B) నిర్వాహకులనుంచి

(C) కార్మిక సంఘాలనుంచి

(D) మానవ సంబంధ వాదులనుంచి

StudentBounty.com

19. Arrange the following books in order in which they appeared. Use the code given below

I. In Pursuit of Lakshmi : The Political Economy of the Indian State

II. The Modernity of Tradition : Political Development in India

III. Reversing the Gaze : Amar Singh's Diary

IV. Postmodern Gandhi and Other Essays

**Code** :

(A) III, IV, II, I

(B) I, II, III, IV

(C) IV, III, I, II

(D) II, I, III, IV

20. The concept of Gross Power as elaborated by Karl Deutsch implies

(A) Actual grant of benefits

(B) Punishment and force

(C) Potential ability of a nation to carry out its goals

(D) Actual use of a nation's capability

21. Which of the following are the characteristics of Weber's ideal bureaucracy ?

I. Staff

II. Impersonality

III. Hierarchy

IV. Informal Organization

(A) II and IV

(B) III and IV

(C) I, II and III

(D) II, III and IV

19. వెలువడిన ప్రాతిపదికగా ఈ క్రింది పుస్తకాలను క్రమములో గుర్తించండి. క్రింద ఇవ్వబడిన కోడ్ను ఉపయోగించండి.

I. ఇన్ పర్స్యూట్ ఆఫ్ లక్ష్మి : ది పొలిటికల్ ఎకానమీ ఆఫ్ ది ఇండియన్ స్టేట్

II. ది మోడర్నిటి ఆఫ్ ట్రెడిషన్ : పొలిటికల్ డెవలప్‌మెంట్ ఇన్ ఇండియా.

III. రివర్సింగ్ ది గేజ్ : అమర్ సింగ్స్ డైరీ

IV. పోస్ట్ మోడరన్ గాంధీ అండ్ అదర్ ఎస్సేస్

కోడ్ :

(A) III, IV, II, I

(B) I, II, III, IV

(C) IV, III, I, II

(D) II, I, III, IV

20. కార్ల్‌డూష్ విపులీకరించిన "గ్రాస్ పవర్ భావన" ప్రకారం

(A) ప్రయోజనాలను వాస్తవంగా ఇవ్వటం

(B) శిక్ష మరియు బలప్రయోగం

(C) తన లక్ష్యాలను కొనసాగించటానికి జాతికి ఉన్న శక్తి

(D) ఒక జాతి యొక్క స్థోమతను వాస్తవంగా ఉపయోగించడం

21. ఈ క్రింది వాటిలో ఏవి వెబర్ యొక్క ఆదర్శ ఉద్యోగిస్వామ్య లక్షణాలు ?

I. సిబ్బంది

II. అవ్యక్తిగతం

III. క్రమానుగత శ్రేణి

IV. లాంఛనప్రాయంకాని వ్యవస్థ

(A) II మరియు IV

(B) III మరియు IV

(C) I, II మరియు III

(D) II, III మరియు IV

StudentBounty.com

**22.** Who was the first Chairman of the Foreign Department established by the Indian National Congress in May 1936 ?

(A) Jawaharlal Nehru

(B) Vallabhbhai Patel

(C) Ram Manohar Lohia

(D) Maulana Azad

**23.** Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). In the context of these two statements choose the code that indicates the correct answer

**Assertion (A)** : The Lokpal Bill is successfully introduced and passed in Lok Sabha in April 2012

**Reason (R)** : Increasing incidents of corruption among the bureaucracy and political class compelled the Members of Parliament to legislate and give the people a law against corruption

**Codes** :

(A) A is true but R is false

(B) Both A and R are true and R is correct explanation of A

(C) Both A and R are false

(D) A is false but R is true

**24.** Governor of Bengal became the Governor General through

(A) Pitts India Act 1784

(B) Charter Act 1793

(C) Regulating Act 1773

(D) Government of India Act 1858

**22.** 1936 లో భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పాటు చేసిన విదేశాంగ విభాగానికి అధ్యక్షులు ఎవరు ?

(A) జవహర్ లాల్ నెహ్రూ

(B) వల్లభాయ్ పటేల్

(C) రామ్ మనోహర్ లోహియా

(D) మౌలానా అజాద్

**23.** క్రిందరెండు వివరణలలో ఒకటి ప్రతిపాదన(Assertion -A) రెండవది హేతువు (Reason-R) , వీటికి సరియైన కోడును గుర్తించుము.

**ప్రతిపాదన A** : లోక్‌సభలో ఏప్రియల్ 2012 లో లోక్‌పాల్‌బిల్లు విజయవంతంగా ప్రవేశ పెట్టబడి మరియు ఆమోదించబడినది

**హేతువు R** : ఉద్యోగిస్వామ్యం మరియు రాజకీయ వర్గాలలో అవినీతి ఘటనలు పెరగటంవలన అవినీతికి వ్యతిరేకంగా చట్టం చేసి ప్రజలకు ఇవ్వాలన్న ఒత్తిడి పార్లమెంటు సభ్యులపై ఉంది.

కోడ్స్ :

(A) A వాస్తవం కాని R తప్పు

(B) A మరియు B రెండూ వాస్తవాలే మరియు A ని వివరించటానికి Rసరైనది

(C) A మరియు R రెండూ తప్పే

(D) A తప్పుకాని R వాస్తవం

**24.** బెంగాల్ గవర్నరు, గవర్నరు జనరల్‌గా మరినది

(A) పిట్స్ ఇండియా చట్టం, 1784 ద్వారా

(B) చార్టరు చట్టం, 1793 ద్వారా

(C) రెగ్యులేటింగ్ చట్టం, 1773 ద్వారా

(D) గవర్నమెంటు ఆఫ్‌ఇండియా చట్టం, 1858 ద్వారా

StudentBounty.com

**25.** Arrange the following stages in the development of Public Administration in the sequential order by choosing the correct code

I. Principles of administration
II. Crisis of identity
III. Politics administration dichotomy
IV. Era of challenge
V. Public policy perspective

**Codes** :

(A) I, III, V, IV and II (B) II, IV, III, I and V
(C) V, IV, III, II and I (D) III, I, IV, II and V

**26.** Given below are two statements, one labelled as Assertion (A), and the other labelled as Reason (R) . In the context of these two statements identify the correct code.

**Assertion (A)** : The structural realist theory of politics locates the motives for India's nuclear programme in specific security threats from hostile neighbours.

**Reason (R)** : India's nuclear programme has always been related to its search for recognition and respect in the eyes of the world

**Codes** :

(A) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A)
(B) Both (A) and (R) are true but (R) is not the correct explanation of (A)
(C) (A) is true but (R) is false
(D) (A) is false but (R) is true

**25.** సరియైన కోడును గుర్తించడం ద్వారా ఈ క్రింది ప్ర పాలనా శాస్త్ర అభివృద్ధి దశలను వరుసక్రమములో ఏర్పా చెయ్యండి :

I. పాలనా సూత్రాలు
II. గుర్తింపు సంక్షోభం
III. రాజకీయాలు–పాలన ద్వి భాగత్వం
IV. సవాళ్ళయుగం
V. ప్రభుత్వ విధాన దృక్పథం

కోడ్స్ :

(A) I, III, V, IV మరియు II
(B) II, IV, III, I మరియు V
(C) V, IV, III, II మరియు I
(D) III, I, IV, II మరియు V

**26.** కింది రెండు వివరణల్లో ఒకటి ప్రతిపాదన (Assertion -A), రెండవది హేతువు (Reason-R) వీటిని దృష్టిలో పెట్టుకొని సరియైన కోడును గుర్తించండి.

**ప్రతిపాదన A** : నిర్మితి యదార్థ వాద రాజనీతి సిద్ధాంతం ప్రకారం భారతదేశ అణుకార్యక్రమానికి కారణాలు దానిని వ్యతిరేకించే పొరుగు దేశాల నుండి వచ్చే రక్షణ ప్రమాదంలో ఉన్నవి.

**హేతువు R** : భారతదేశ అణు కార్యక్రమం ఎప్పుడూ ప్రపంచదృష్టిలో గుర్తింపును మరియు గౌరవాన్ని ఆశించుటానికి సంబంధించినది

కోడ్స్ :

(A) (A) మరియు (R) రెండూ వాస్తవాలే, మరియు (A) ను వివరించుటానికి (R) సరియైనది
(B) (A) మరియు (R) రెండూ వాస్తవాలే, మరియు (A) ను వివరించుటానికి (R) సరియైనది కాదు
(C) (A) వాస్తవము కాని (R) తప్పు
(D) (A) తప్పు కాని (R) వాస్తవము

StudentBounty.com

27. Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). In the context of these two statements identify the correct code.

**Assertion (A)** : Line and staff agencies are so inextricably intermingled in practice that many scholars and practitioners of management do not even attempt to clarify a line and staff concept.

**Reason (R)** : Many ministries such as Finance and Education are neither purely line agencies nor purely staff agencies.

**Codes** :

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true and R is not a correct explanation of A

(C) A is true but R is false

(D) A is false but R is true

27. కింది వివరణల్లో ఒకటి ప్రతిపాదన (Assertion-A) రెండవది హేతువు (Reason-R) వీటిని దృష్టిలో పెట్టుకొని సరియైన కోడును గుర్తించండి.

**ప్రతిపాదన A** : ఆచరణలో లైను మరియు స్టాఫ్ సంస్థలు విడదీయరానివిగా కలిసి పోయినవి, కాని చాలమంది నిర్వహణ మేధావులు మరియు నిర్వహణ వేత్తలు లైను మరియు స్టాఫ్ భావనను విపులీకరించటానికి ప్రయత్నం చేయలేదు.

**హేతువు R** : ఆర్థిక మరియు విద్య లాంటి అనేక మంత్రిత్వ శాఖలు పూర్తిగా లైను సంస్థలు కావు పూర్తిగా స్టాఫ్ సంస్థలు కావు.

కోడ్స్ :

(A) A మరియు R రెండూ వాస్తవాలే మరియు A ను వివరించటానికి R సరైనది

(B) A మరియు R రెండూ వాస్తవాలే మరియు A ను వివరించటానికి R సరైనది కాదు

(C) A వాస్తవం కాని R తప్పు

(D) A తప్పు కాని R వాస్తవం

StudentBounty.com

**28.** Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). In the context of these two statements identify the correct code :

**Assertion (A)** : Planning Commission is neither a statutory body nor a constitutional body

**Reason (R)** : It is established by an executive resolution of the Union Cabinet

**Codes** :

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true and R is not a correct explanation of A

(C) A is true but R is false

(D) A is false but R is true

**29.** Who has described political system as the authoritative allocation of values for a society ?

(A) Talcott Parsons

(B) S. M. Lipset

(C) David Easton

(D) David Apter

**28.** వివరణల్లో ఒకటి ప్రతిపాదన (Assertion-A) రెం... హేతువు (Reason-R) వీటిని దృష్టిలో పెట్టుకొని సరియైన కోడును గుర్తించుము

**ప్రతిపాదన (A)** : ప్రణాళికాసంఘం చట్ట సంస్థ కాదు రాజ్యాంగ సంస్థ కాదు

**హేతువు (R)** : కేంద్ర మంత్రి మండలి కార్యనిర్వాహక తీర్మానం ద్వారా అది ఏర్పాటు చేయబడినది.

కోడ్స్ :

(A) A మరియు R రెండూ వాస్తవాలే మరియు A ని వివరించటానికి R సరైనది

(B) A మరియు R రెండూ వాస్తవాలే మరియు A ని వివరించటానికి R సరైనది కాదు

(C) A వాస్తవం కాని R తప్పు

(D) A తప్పు కాని R వాస్తవం

**29.** సమాజంలో విలువలను అధికారయుతంగా పంపిణీ చేసేది రాజకీయ వ్యవస్థ అని వర్ణించినది ఎవరు ?

(A) టాల్కాట్ పార్సన్స్

(B) ఎస్. ఎమ్. లిప్‌సెట్

(C) డేవిడ్ ఈస్టన్

(D) డేవిడ్ ఏప్టర్

StudentBounty.com

**30.** The concept of Unity of Command is complimentary to the principle of

(A) Authority

(B) Scalar chain

(C) Span of control

(D) Supervision

**31.** Which among the following pair of writer and book is incorrectly matched ?

(A) Edward Said : *Orientalism*

(B) Amartya Sen : *The Argumentative Indian*

(C) Gayatri Spivak : *The Location of Culture*

(D) Bill Ashcroft et al : *The Empire Writes Back*

**32.** Four main methods through which States try to secure the desired behaviour of other States are

(A) Persuasion, Rewards, Punishment, Force

(B) Persuasion, Rewards, Assistance, Punishment

(C) Force, Punishment, Reward, Coercion

(D) Punishment, Persuasion, Cooperation, Force

**30.** ఆజ్ఞా ఏకత్వం భావన ఈ క్రింది వాటిలో ఏ సూత్రానికి ప

పూరకం :

(A) అధికారము

(B) స్కాలార్ చైన్

(C) నియంత్రణావధి

(D) పర్యవేక్షణ

**31.** ఈ క్రింది వానిలో ఏ జత సరియైనది ?

(A) ఎడ్వర్డ్ సైడ్ : ఓరియంటలిజమ్

(B) అమర్త్య సేన్ : ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్

(C) గాయత్రి స్పివాక్ : ది లొకేషన్ ఆఫ్ కల్చర్

(D) బిల్ ఆష్క్రాఫ్ట్ ఎట్ ఆల్ : ది ఎంపైర్ రైట్స్ బాక్.

**32.** ఇతర రాజ్యాల నుండి ఆశించిన ప్రవర్తనను పొందటానికి రాజ్యాలు ఉపయోగించే నాలుగు పద్ధతులు ఇవి.

(A) అనునయింపు, పురస్కారాలు, శిక్ష, బలప్రయోగం

(B) అనునయింపు, పురస్కారాలు, సహాయం, శిక్ష

(C) బల ప్రయోగం, శిక్ష, పురస్కారం, వొత్తిడి

(D) శిక్ష, అనునయింపు, సహకారం, బలప్రయోగం

33. Some people from within the ruling group revolt against the others and capture the power. According to a Greek political thinker this is called

(A) Palace Revolution

(B) Political Revolution

(C) Social Revolution

(D) Total Revolution

34. Dependency theory is associated with

(A) Robert Dahl

(B) MacPheson

(C) Foucault

(D) Andre Gunder Frank

35. Identify the correct order in which Constitutional development took place

(A) Magna Carta, US Constitution, Bill of Rights, Act of Settlement

(B) Magna Carta, Bill of Rights, Act of Settlement, US Constitution

(C) Bill of Rights, Magna Carta, Act of Settlement, US Constitution

(D) Magna Carta, US Constitution, Act of Settlement, Bill of Rights

36. Comparative politics deals with

(A) Interactions within States

(B) Interactions within Nations

(C) Interactions within Government

(D) Interactions within political systems

33. పాలించే సమూహంలోని కొందరు వ్యక్తులు, ఇత తిరుగుబాటు చేసి అధికారాన్ని హస్తగతం చేసుకొంటారు. ఒక గ్రీక్ రాజనీతివేత్త ప్రకారం దీనిని ఏమని పిలుస్తారు ?

(A) పాలెస్ విప్లవం

(B) రాజకీయ విప్లవం

(C) సామాజిక విప్లవం

(D) సంపూర్ణవిప్లవం

34. ఆధారిత సిద్ధాంతం (Dependency Theory) తో సంబంధం ఉన్న వ్యక్తి

(A) రాబర్ట్ దాల్

(B) మాక్ ఫెసన్

(C) ఫోకో

(D) ఆంద్రే గుండర్ ఫ్రాంక్

35. రాజ్యాంగ అభివృద్ధి జరిగిన సరియైన క్రమాన్ని గుర్తించండి

(A) మాగ్నాకార్టా యు.ఎస్. రాజ్యాంగం, హక్కుల బిల్, సెటిల్ మెంట్ చట్టము

(B) మాగ్నాకార్టా, హక్కుల బిల్, సెటిల్‌మెంట్ చట్టము యు.ఎస్. రాజ్యాంగము

(C) హక్కుల బిల్, మాగ్నాకార్టా, సెటిల్‌మెంట్ చట్టము, యు.ఎస్ రాజ్యాంగము

(D) మాగ్నాకార్టా, యు.ఎస్. రాజ్యాంగము, సెటిల్‌మెంట్ చట్టము, హక్కుల బిల్

36. తులనాత్మక రాజకీయాలు దేనికి సంబంధించినవి

(A) రాజ్యాల మధ్య పరస్పర సంబంధాలు

(B) జాతుల మధ్య పరస్పర సంబంధాలు

(C) ప్రభుత్వంలోని పరస్పర సంబంధాలు

(D) రాజకీయ వ్యవస్థల మధ్య పరస్పర సంబంధాలు

StudentBounty.com

StudentBounty.com

37. Which of the following is correctly matched ?
(A) 1909 Act – Principle of Election
(B) 1919 Act – Provincial Autonomy
(C) 1935 Act – Dyarchy in States
(D) 1947 Act – Responsible Government

38. Which of the following are the federal features of the Indian Constitution ?
I. Rigid Constitution
II. Bicameral Legislature
III. Office of CAG
IV. Collective responsibility
(A) I, II and III
(B) I and IV
(C) I, II, III and IV
(D) I and II

39. Which of the following expenditures are "charged" on the Consolidated Fund of India ?
I. Salaries and allowances of Chairman of Council of States
II. Salaries and allowances of Comptroller and Auditor-General
III. Any sum required to satisfy any judgement of any arbitral tribunal
IV. Salaries and allowances of Deputy Speaker
(A) II and III
(B) I, II and III
(C) I,II,III and IV
(D) II and IV

37. ఈ క్రింది జతలలో ఏ జత సరైనది
(A) 1909 చట్టం – ఎన్నికల సూత్రం
(B) 1919 చట్టం – ప్రాదేశిక స్వయం ప్రతిపత్తి
(C) 1935 చట్టం – రాష్ట్రాలలో ద్వంద్వ ప్రభుత్వం
(D) 1947 చట్టం – బాధ్యతాయుత ప్రభుత్వం

38. ఈ క్రింది వానిలో ఏవి భారత రాజ్యాంగం లోని సమాఖ్య లక్షణాలు ?
I. పరుష రాజ్యాంగము
II. ద్విశాసనసభా విధానము
III. సి.ఎ.జి. యొక్క కార్యాలయము
IV. సమిష్టి బాధ్యత
(A) I, II మరియు III
(B) I మరియు IV
(C) I, II, III మరియు IV
(D) I మరియు II

39. ఈ క్రింది వాటిలో ఏ ఖర్చులను భారత సంఘటిత నిధినుంచి తీసుకోబడతాయి.
I. రాజ్యసభ అధ్యక్షుని జీత భత్యాలు
II. కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ జీత భత్యాలు
III. మధ్య వర్తిత్వ ట్రిబ్యునల్స్ తీర్పును అమలు చేయటానికి అయ్యే వ్యయం
IV. డిప్యూటీ స్పీకరు జీత భత్యాలు.
(A) II మరియు III
(B) I, II మరియు III
(C) I,II,III మరియు IV
(D) II మరియు IV

StudentBounty.com

**40.** Arrange the correct chronological order in which the following provisions appear in Indian Constitution by choosing the correct code

I. Synoptic declaration of people's intent
II. Abolition of titles
III. Appointment of Governors
IV. Provisions for citizenship

**Codes** :

(A) IV, III, II, I
(B) III, II, I, IV
(C) I, IV, II, III
(D) II, I, IV, III

**41.** Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). In the context of these two statements identify the correct code

**Assertion (A)** : Legislative control over administration in a Parliamentary system is different from that in Presidential system.

**Reason (R)** : An important feature of democratic Government is the legislative control over administration

**Codes** :

(A) Both A and R are true and R is the correct explanation of A
(B) Both A and R are true and R is not a correct explanation of A
(C) A is true but R is false
(D) A is false but R is true

**40.** సరియైనకోడును ఎంచుకొని భారత రాజ్యాంగంలో ఈ అంశాలు ఏవరుస క్రమంలో వస్తాయో గుర్తించండి.

I. స్థూలంగా ప్రజల లక్ష్యాల ప్రకటన
II. బిరుదుల రద్దు
III. గవర్నర్ల నియామకం
IV. పౌర సత్వానికి సంబంధించిన అంశాలు

కోడ్స్ :

(A) IV, III, II, I
(B) III, II, I, IV
(C) I, IV, II, III
(D) II, I, IV, III

**41.** కింది వివరణల్లో ఒకటి ప్రతిపాదన (Assertion-A) రెండవది హేతువు (Reason-R) వీటిని దృష్టిలో పెట్టుకొని సరియైన కోడును గుర్తించండి.

**ప్రతిపాదన A** : పాలన మీద శాసనసభ నియంత్రణ అధ్యక్ష తరహా వ్యవస్థకన్నా పార్లమెంటరీ వ్యవస్థలో భిన్నంగా ఉంటుంది.

**హేతువు R** : ప్రజాస్వామ్య ప్రభుత్వము యొక్క ఒకముఖ్య లక్షణం పాలన మీద శాసన సభ నియంత్రణ

కోడ్స్ :

(A) (A) మరియు (R) రెండూ వాస్తవాలే, మరియు (A) ని వివరించటానికి (R) సరియైనది
(B) (A) మరియు (R) రెండూ వాస్తవాలే, మరియు (A) ని వివరించటానికి (R) సరియైనది కాదు
(C) A వాస్తవం కాని R తప్పు
(D) A తప్పు కాని R వాస్తవం

StudentBounty.com

**42.** Arrange the following Speakers of Lok Sabha chronologically according to their tenure by choosing the correct code

I. Somnath Chatterjee
II. Balram Jakhar
III. Manohar Joshi
IV. P. A. Sangma

**Codes** :

(A) I, III, II, IV (B) IV, I, II, III
(C) II, IV, III, I (D) III, IV, I, II

**43.** The view that "Liberty consists in following the moral law" is associated with

(A) Individualists (B) Idealists
(C) Utilitarians (D) Socialists

**44.** Match List I with List II and select the correct answer using the codes given below :

| **List I** | **List II** |
|---|---|
| I. 73rd Constitutional Amendment Act | 1. Democratic Decentralisation |
| II. 74th Constitutional Amendment Act | 2. State Finance Commission |
| III. Balwantrai Mehta Committee | 3. Municipal Councils |
| IV. L.M. Singhvi Committee | 4. Constitutional Status to Panchayati Raj |

**Codes** :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 2 | 3 | 4 | 1 |
| (B) | 2 | 3 | 1 | 4 |
| (C) | 3 | 2 | 1 | 4 |
| (D) | 3 | 2 | 4 | 1 |

**42.** సరియైన కోడును గుర్తించడం ద్వారా ఈ క్రింది ... స్పీకర్లను వారు పనిచేసిన కాలం ప్రకారం వరుస క్రమ... తెలపండి

I. సోమనాథ్ ఛటర్జీ
II. బలరామ్ ఝాఖర్
III. మనోహర్‌జోషి
IV. పి.ఎ. సంగ్మా

కోడ్స్ :

(A) I, III, II, IV (B) IV, I, II, III
(C) II, IV, III, I (D) III, IV, I, II

**43.** "నైతిక చట్టాలను లేదా నియమాలను అనుసరించటమే స్వేచ్ఛ" ఈ భావం ఎవరికి సంబంధించినది ?

(A) వ్యక్తివాదులు లేదా వ్యక్తి శ్రేయోవాదులు
(B) ఆదర్శవాదులు
(C) ఉపయోగితా వాదులు
(D) సామ్యవాదులు

**44.** సరైన కోడును ఎంపిక చేసుకొని I వ పట్టికలోని అంశాలను II వ పట్టికలోని అంశాలతో జతపరచండి

| **I వ పట్టిక** | **II వ పట్టిక** |
|---|---|
| I. 73వ రాజ్యాంగ సవరణ చట్టం | 1. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ |
| II. 74 వ రాజ్యాంగ సవరణ చట్టం | 2. రాష్ట్ర ఆర్థిక సంఘం |
| III. బల్వంతరాయ్ మెహతా కమిటి | 3. మున్సిపల్ కౌన్సిళ్ళు |
| IV. యల్.యమ్. సింఘ్వి కమిటి | 4. పంచాయితీ రాజ్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి |

కోడ్స్ :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 2 | 3 | 4 | 1 |
| (B) | 2 | 3 | 1 | 4 |
| (C) | 3 | 2 | 1 | 4 |
| (D) | 3 | 2 | 4 | 1 |

StudentBounty.com

**45.** Who, among the following, is not a moderate ?

(A) Dadabhai Naoroji

(B) S. N. Banerjee

(C) Gopala Krishna Gokhale

(D) Bipinchandra Pal

**46.** Which of the following are the reasons for the Judicial control over the administration being imminent ?

I. Officers fight for exercise of authority

II. Administrators usurp authority

III. There is need to uphold the law of the land

IV. Rights of citizens have to be protected

**Codes** :

(A) I and II

(B) I, III and IV

(C) II and IV

(D) II, III and IV

**47.** The word Annual Financial Statement is mentioned in which of the following Articles of the Indian Constitution ?

(A) Article 265

(B) Article 266

(C) Article 112

(D) Article 116

**45.** ఈ క్రింది వారిలో మితవాది కానివారు ఎవరు ?

(A) దాదాభాయ్ నౌరోజీ

(B) ఎస్.ఎన్. బెనర్జీ

(C) గోపాలకృష్ణ గోఖలే

(D) బిపిన్ చంద్ర పాల్

**46.** ఈ క్రింది వాటిలో ఏ కారణాలవలన పాలనపై న్యాయ నియంత్రణ తప్పని సరి అవుతుంది ?

I. అధికారాన్ని చెలాయించుట కొరకు అధికారుల మధ్య ఘర్షణ

II. పాలకులు అధికారాన్ని హస్తగతం చేసుకోవటం

III. దేశీయ చట్టాలను సమర్థించవలసిన అవసరం ఉంది

IV. ప్రజలయొక్క హక్కులను పరిరక్షించాలి.

**కోడ్స్ :**

(A) I మరియు II

(B) I, III మరియు IV

(C) II మరియు IV

(D) II, III మరియు IV

**47.** భారత రాజ్యాంగంలో ఈ క్రింది తెలిపిన ఏ అధికరణలో వార్షిక ఆర్థిక ప్రకటన అనే పదం పేర్కొనబడినది ?

(A) అధికరణ 265

(B) అధికరణ266

(C) అధికరణ112

(D) అధికరణ116

StudentBounty.com

48. The power of judicial review originated in the US in the leading case of

(A) University of California V. Bakke, 1978

(B) Marbury V. Madison 1803

(C) National Broadcasting Co. Case, 1942

(D) The National Recovery Act, 1933

49. According to Human Relations Theory, an organization consists of which of the following elements ?

I. Informal groups

II. Individuals

III. Formal structure

IV. Inter-group relations

(A) I and II

(B) I, II and III

(C) I, II, III and IV

(D) I, II and IV

50. The concepts of "Partyless Democracy" and "Total Revolution" were associated with

(A) Gandhi

(B) Jayaprakash Narain

(C) Nehru

(D) Vinoba Bhave

48. యు.ఎస్.లో ఏ ప్రముఖ కేసులో రాజ్యాంగ వమీక్షాధికా[illegible] ఉద్భవించింది ?

(A) యూనివర్సిటి ఆఫ్ కాలిఫోర్నియా Vs బాకే, 1978

(B) మార్బరి Vs. మాడిసన్ 1803

(C) నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ కొ. కేసు 1942

(D) ది నేషనల్ రికవరి చట్టం 1933

49. మానవసంబంధాల సిద్ధాంతం ప్రకారం, ఈ క్రింది వాటిలో పేర్కొన్న ఏ అంశాలు వ్యవస్థలో ఉంటాయి ?

I. లాంఛన ప్రాయంకాని వ్యక్తుల సమూహాలు

II. వ్యక్తులు

III. లాంఛన నిర్మాణము

IV. సమూహాల మధ్య సంబంధాలు

(A) I మరియు II

(B) I, II మరియు III

(C) I, II, III మరియు IV

(D) I, II మరియు IV

50. "పార్టీరహిత ప్రజాస్వామ్యం" మరియు "సంపూర్ణ విప్లవం" అనే భావనలు ఎవరికి సంబంధించినవి ?

(A) గాంధీ

(B) జయప్రకాశ్ నారాయణ్

(C) నెహ్రూ

(D) వినోబా భావె

StudentBounty.com

**51.** The span of control depends on

I. Personality of a supervisor

II. Age of the organisation

III. Calibre of the subordinates

IV. Delegation of the authority

(A) I, III and IV

(B) I, II and III

(C) II, III and IV

(D) II and III

**52.** Arrange the following thinkers in order in which they lived. Use the codes given below :

I. Jeremy Bentham

II. Thomas Hobbes

III. Machiavelli

IV. J. S. Mill

**Codes** :

(A) III, II, I, IV

(B) II, IV, III, I

(C) I, III, IV, II

(D) IV, I, II, III

**53.** Who said, "A Parliament is nothing less than a big meeting of more or less idle people" ?

(A) Walter Bagehot

(B) Ernest Barker

(C) J.S. Mill

(D) Montesquieu

**51.** నియంత్రణావధి ఆధారపడేవి

I. పర్యవేక్షకుని వ్యక్తిత్వం

II. వ్యవస్థ వయస్సు

III. అధీనుల యొక్క సామర్థ్యం

IV. అధికార దత్తత

(A) I, III మరియు IV

(B) I, II మరియు III

(C) II, III మరియు IV

(D) II మరియు III

**52.** నివసించిన కాలం ఆధారంగా ఈ క్రింది వారిని క్రమపద్ధతిలో ఏర్పాటు చేయండి క్రింద ఇచ్చిన కోడ్స్‌ను వాడండి

I. జెర్మీ బెంథామ్

II. థామస్ హాబ్స్

III. మాకియ వెల్లీ

IV. జె.ఎస్. మిల్

కోడ్స్ :

(A) III, II, I, IV

(B) II, IV, III, I

(C) I, III, IV, II

(D) IV, I, II, III

**53.** "పనిపాటలేని ఖాళీగా ఉండే మనుషుల పెద్ద సమావేశమే పార్లమెంట్" ఈ మాటలు అన్నది ఎవరు ?

(A) వాల్టర్ బౌగ్ హాట్

(B) ఎర్నెస్ట్ బార్కర్

(C) జె.ఎస్. మిల్

(D) మాంటెస్క్యూ

StudentBounty.com

**54.** Which of the following are the Indian Councils Acts ?

I. 1909

II. 1861

III. 1813

IV. 1892

(A) I, II and IV

(B) II, III and IV

(C) I and IV

(D) II and IV

**55.** After nearly six decades of frosty relationship between the United States and India, which of the following factors explain the recent phase of friendly relations ?

I. The end of the cold war fundamentally altered India's strategic calculus and also broadened US foreign policy options.

II. India's economic reforms made it an attractive business and trading partner.

III. Political instability and coalition governments in India resulted in Indian capitulation before the US in a unipolar world.

IV. Terrorist attacks in the United States exposed its weakness compelling US political leaders to seek help from India to counter terrorism.

**Code** :

(A) I, II and III

(B) Only II and III

(C) Only III and IV

(D) Only I and II

**54.** ఈ క్రింది వాటిలో ఏవి భారత కౌన్సిళ్ళ చట్టాలు ?

I. 1909

II. 1861

III. 1813

IV. 1892

(A) I, II మరియు IV

(B) II, III మరియు IV

(C) I మరియు IV

(D) II మరియు IV

**55.** సుమారు ఆరు శతాబ్దాల పరిమిత లేదా బిగుసుకుపోయిన (Frosty) సంబంధాల తరువాత, ఈ మధ్యకాలంలో యు.ఎస్. ఇండియాల మధ్య స్నేహపూరిత సంబంధాలు ఏర్పడటానికి ఈ క్రింది అంశాలలో ఏవి దోహద పడ్డాయి ?

I. ప్రచ్ఛన్న యుద్ధం అంతం కావటం ప్రధానంగా భారతదేశ వ్యూహాత్మక అంచనాలను మార్చింది, మరియు యు.ఎస్. విదేశాంగ విధానము తన విధాన ప్రత్యామ్నాయాలను విస్తృత పరచింది.

II. భారతదేశ ఆర్థిక సంస్కరణలు దానిని ఒక ఆకర్షణీయమైన వ్యాపార, వాణిజ్య భాగస్వామిగా మార్చాయి.

III. ఏక ధృవ ప్రపంచములో, భారతదేశంలోని రాజకీయ అస్థిరత మరియు సంకీర్ణ ప్రభుత్వాలు భారతదేశాన్ని యు. ఎస్.కు షరతులతో లొంగి పోయేలా చేసింది.

IV. యునైటెడ్ స్టేట్స్‌లో జరిగిన తీవ్రవాద దాడులు ఆ దేశపు బలహీనతను. బట్టబయలు చేసినవి. తీవ్ర వాదాన్ని ఎదుర్కొనటానికి యు.ఎస్. రాజకీయ నాయకులు భారతదేశపు సహాయాన్ని తప్పనిసరిగా కోరవలసివచ్చింది.

కోడ్ :

(A) I, II మరియు III

(B) కేవలం II మరియు III

(C) కేవలం III మరియు IV

(D) కేవలం I మరియు II

StudentBounty.com

**56.** Who characterises the Indian Union as a "federation with centralizing tendency" ?

(A) Dr. B.R. Ambedkar

(B) Granville Austin

(C) K.C. Wheare

(D) Ivor Jennings

**57.** This consists of two lists indicating philosophy and name of directive principle. The candidate has to match an item in one list with an item in the other by choosing the correct code.

| **List – I (Name of Philosophy)** | **List – II (Name of Directive Principle)** |
|---|---|
| I. Welfarism | 1. Promotion of cottage industry |
| II. Socialism | 2. Better health and living standard |
| III. Gandhian philosophy | 3. Promotion of international peace and security |
| IV. Internationalism | 4. Equal pay for equal work |

**Code** :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 3 | 2 | 4 |
| (B) | 2 | 3 | 1 | 4 |
| (C) | 1 | 2 | 4 | 3 |
| (D) | 2 | 4 | 1 | 3 |

**56.** భారత యూనియన్‌ను 'కేంద్రీకృత ధోరణిగల సమ...
అని వర్ణించినది ఎవరు ?

(A) డా. బి.ఆర్. అంబేద్కర్

(B) గ్రెన్ విల్లి ఆస్టిన్

(C) కె.సి. వేర్

(D) ఐవర్ జెన్నింగ్స్

**57.** పట్టిక I లోని అంశాలను రెండవ పట్టిక లోని అంశాలతో జతపర్చండి దీనికై సరియైన కోడును గుర్తించండి.

| **లిస్ట్ – I (తత్వంయొక్క పేరు)** | **లిస్ట్ – II (ఆదేశిక సూత్రాల పేరు)** |
|---|---|
| I. సంక్షేమతత్వము | 1. కుటీర పరిశ్రమలను ప్రోత్సహించటం |
| II. సామ్యవాదము | 2. మంచి ఆరోగ్యము మరియు జీవన ప్రమాణము |
| III. గాంధీగారి తత్వము | 3. అంతర్జాతీయ శాంతిని, రక్షణను పెంపొందించుట |
| IV. అంతర్జాతీయ తత్వము | 4. సమాన పనికి సమాన వేతనము |

కోడ్ :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 3 | 2 | 4 |
| (B) | 2 | 3 | 1 | 4 |
| (C) | 1 | 2 | 4 | 3 |
| (D) | 2 | 4 | 1 | 3 |

StudentBounty.com

**58.** The study of Public Administration, as an independent discipline, originated in

(A) India
(B) Great Britain
(C) United States of America
(D) France

**59.** This consists of two lists and the candidate has to match an item in one list with an item in the other by using the correct code.

| **List – I (Name of Books)** | **List – II (Name of Authors)** |
|---|---|
| I. *Ideas and issues in Public Administration* | 1. Peter Self |
| II. *Organisational Behaviour* | 2. Fox and Miller |
| III. *Administrative Theories and Politics* | 3. Dwight Waldo |
| IV. *Post-modern Public Administration* | 4. Stephen Robins |

**Codes** :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 4 | 3 | 1 | 2 |
| (B) | 2 | 4 | 1 | 3 |
| (C) | 2 | 1 | 4 | 3 |
| (D) | 3 | 4 | 1 | 2 |

**58.** ప్రభుత్వ పాలనా శాస్త్రం ఒక ప్రత్యేక అధ్యయన శా ఆవిర్భవించిన దేశం

(A) భారతదేశం
(B) గ్రేట్ బ్రిటన్
(C) యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
(D) ఫ్రాన్సు

**59.** I వ పట్టికలోని అంశాలను II వ పట్టిక లోని అంశాలతో జత పరచండి. దీనికై సరియైన కోడును గుర్తించండి.

| **I వ పట్టిక (పుస్తకం పేరు )** | **II వ పట్టిక (రచయితలు)** |
|---|---|
| I. ఐడియాస్ అండ్ ఇష్యూస్ ఇన్ పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ | 1. పీటర్ సెల్ఫ్ |
| II. ఆర్గనైజేషనల్ బిహేవియర్ | 2. ఫాక్స్ అండ్ మిల్లర్ |
| III. ఎడ్మినిస్ట్రేటివ్ థియరీస్ మరియు పాలిటిక్స్ | 3. డ్వైట్ వాల్డో |
| IV. పోస్ట్–మోడరన్ పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ | 4. స్టీఫెన్ రాబిన్స్ |

కోడ్స్ :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 4 | 3 | 1 | 2 |
| (B) | 2 | 4 | 1 | 3 |
| (C) | 2 | 1 | 4 | 3 |
| (D) | 3 | 4 | 1 | 2 |

60. The Elite theory is associated with

(A) Ralph Miliband

(B) S. P. Huntington

(C) Sidney Verba

(D) Vilfred Pareto

61. Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). In the context of these two statements identify the correct code.

**Assertion (A)** : The 73rd Amendment Act is a significant landmark in the evolution of grassroots democratic institutions in the country.

**Reason (R)** : The Act has given the Panchayati Raj institutions Constitutional status.

**Codes** :

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true and R is not a correct explanation of A

(C) A is true but R is false

(D) A is false but R is true

60. శిష్టుల సిద్ధాంతం ఎవరితో సంబంధం కలిగి ఉంది ?

(A) రాల్ఫ్ మిలిబాండ్

(B) ఎస్. పి. హంటింగ్‌టన్

(C) సిడ్నీ వెర్బా

(D) విల్ ఫ్రెడ్ పారిటో

61. కింది వివరణల్లో ఒకటి ప్రతిపాదన (Assertion-A) రెండవది హేతువు (Reason-R) వీటిని దృష్టిలో పెట్టుకొని సరియైన కోడును గుర్తించండి.

**ప్రతిపాదన A** : దేశంలో క్రింది ప్రస్థాయి ప్రజాస్వామిక సంస్థల ఆవిర్భావంలో 73 వ సవరణ చట్టం ఒక ప్రముఖ సంఘటన

**హేతువు R** : ఈ చట్టం పంచాయితీ రాజ్‌వ్యవస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించినది

కోడ్స్ :

(A) A) మరియు (R) రెండూ వాస్తవాలు, మరియు (A) ని వివరించటానికి (R) సరియైనది

(B) A) మరియు (R) రెండూ వాస్తవాలు , మరియు (A) ని వివరించటానికి (R) సరియైనది కాదు

(C) A వాస్తవం కాని R తప్పు

(D) A తప్పుకాని R వాస్తవం



StudentBounty.com

StudentBounty.com

**62.** Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). In the context of these two statements identify the correct code.

**Assertion (A)** : The Governor is the dejure head of State administration.

**Reason (R)** : The Chief Minister is de-facto head of State administration.

**Codes** :

(A) Assertion is true but Reason is false

(B) Assertion is false but Reason is true

(C) Both Assertion and Reason are true and Reason is the correct explanation of Assertion

(D) Both Assertion and Reason are true and Reason is not a correct explanation of Assertion

**63.** Match the items of List – 1 with the items of List – 2 by choosing the correct code.

| | **List – 1** | | **List – 2** |
|---|---|---|---|
| I. | The Structural – Functional Approach | 1. | Gabriel Almond |
| II. | The Institutional Approach | 2. | Walter Bagehot |
| III. | The Communication Theory | 3. | Arthur Bentley |
| IV. | The Group Theory | 4. | Karl Deutsch |

**Code** :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 4 | 3 |
| (B) | 4 | 2 | 1 | 3 |
| (C) | 3 | 2 | 4 | 1 |
| (D) | 2 | 4 | 3 | 1 |

**62.** కింది వివరణల్లో ఒకటి ప్రతిపాదన (Asserti రెండవది హేతువు (Reason-R) వీటిని దృష్టి పెట్టుకొని సరియైన కోడును గుర్తించండి.

**ప్రతిపాదన A** : రాష్ట్రపరిపాలనకు గవర్నరు నామమాత్ర అధిపతి

**హేతువు R** : రాష్ట్ర పరిపాలనకు ముఖ్యమంత్రి వాస్తవ అధిపతి

కోడ్స్ :

(A) ప్రతిపాదన వాస్తవం కాని హేతువు తప్పు

(B) ప్రతిపాదన తప్పుకాని హేతువు వాస్తవం

(C) ప్రతిపాదన మరియు హేతువు రెండూ వాస్తవాలు మరియు ప్రతిపాదనను వివరించటానికి హేతువు సరైనది

(D) ప్రతిపాదన మరియు హేతువు రెండూ వాస్తవాలు మరియు ప్రతిపాదనను వివరించటానికి హేతువు సరైనది కాదు

**63.** సరియైన కోడును గుర్తించడం ద్వారా పట్టిక ఒకటిలోని అంశాలను రెండవ పట్టిక లోని అంశాలతో జతపర్చండి.

| | పట్టిక **– I** | | పట్టిక **– II** |
|---|---|---|---|
| I. | నిర్మితి విధుల దృక్పథం | 1. | గేబ్రియల్ ఆల్మండ్ |
| II. | సంస్థాగత దృక్పథం | 2. | వాల్టర్ బేజ్‌హాట్ |
| III. | ప్రసార సిద్ధాంతం | 3. | ఆర్థర్ బెంట్లె |
| IV. | సమూహ సిద్ధాంతం | 4. | కార్ల్‌డూష్ |

కోడ్స్ :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 4 | 3 |
| (B) | 4 | 2 | 1 | 3 |
| (C) | 3 | 2 | 4 | 1 |
| (D) | 2 | 4 | 3 | 1 |

StudentBounty.com

64. Liberty, in positive sense, means
(A) Liberty granted under the law
(B) Liberty is enjoyed by the people from earliest times
(C) Providing conditions conductive to the development of human beings
(D) Provision of basic necessities of life to every member of society

65. The study of political culture includes
(A) State, Government and Bureaucracy
(B) Executive, Legislature and Judiciary
(C) Ethnicity, Religion and Value orientation
(D) None of the above

66. In which form of Government the Head of State is identical with the Head of Government ?
(A) Parliamentary form
(B) Cabinet form
(C) Presidential form
(D) Directorial government

67. Constitutionalism refers to
(A) the commitment to accept the legitimacy of, and to be governed by constitutional rules and principles
(B) the commitment to accept the principles of the monarchy
(C) delegating authority to the Congress
(D) adopting the declarations of the Rights of man

64. సకారాత్మక అర్థంలో స్వేచ్ఛ అంటే
(A) చట్ట ప్రకారం ఇవ్వబడిన స్వేచ్ఛ
(B) పురాతన కాలం నుండి ప్రజలు స్వేచ్ఛను అనుభవిస్తూ ఉన్నారు.
(C) మానవులు అభివృద్ధి చెందటానికి అవసరమైన, అనుకూలమైన పరిస్థితులను ఇవ్వడం
(D) సమాజంలోని ప్రతి సభ్యునికి బ్రతకటానికి అవసరమయిన కనీస అవసరాలను కల్పించడం

65. రాజకీయ సంస్కృతి అధ్యయనంలో అంతర్భాగముయినవి
(A) రాజ్యం, ప్రభుత్వం ఉద్యోగి స్వామ్యం
(B) కార్యనిర్వాహక శాఖ, శాసన శాఖ, న్యాయశాఖ
(C) జాతీయత, మతం విలువల దృక్పథం
(D) పైవి ఏవీ కాదు

66. ఏ ప్రభుత్వ రూపంలో రాజ్యాధినేత, ప్రభుత్వాధినేతగా ఒక్కరే ఉంటారు ?
(A) పార్లమెంటరీ పద్ధతి
(B) క్యాబినెట్ పద్ధతి
(C) అధ్యక్షతరహా పద్ధతి
(D) డైరెక్టర్ తరహా పద్ధతి

67. రాజ్యాంగవాదము అంటే ?
(A) రాజ్యాంగన్యాయబద్ధతను ఆమోదించాలన్న నిబద్ధత, మరియు రాజ్యాంగ నియమాలు, మరియు సూత్రాలచే పాలించబడటం
(B) రాచరిక సూత్రాలను ఆమోదించాలన్న నిబద్ధత
(C) కాంగ్రెస్‌కు అధికారాన్ని దత్తత చేయటం
(D) మానవ హక్కుల ప్రకటనను ఆమోదించటం

68. The political communication approach leans heavily on the fundamental orientations of

(A) Nanotechnology
(B) Physics
(C) Electronics
(D) Cybernetics

69. Which of the following is not a function of the Planning Commission of India ?

(A) Formulation of a plan
(B) Appraisal of plan progress
(C) Execution of development plans
(D) Making recommendations on policy and administration

70. The Doctrine of Radical Humanism proposed

(A) Revision of Marxism
(B) Reiteration of Gandhism
(C) Making the human the centre of human activity
(D) None of the above

71. Match the following items of List – I with List – II by choosing the correct code.

| List – I | List – II |
|---|---|
| I. J. P. Narain | 1. Trusteeship |
| II. Gandhi | 2. Social Justice |
| III. Dr. B.R. Ambedkar | 3. Radical Humanism |
| IV. M.N. Roy | 4. Total Revolution |

**Codes** :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 4 | 3 | 2 |
| (B) | 3 | 2 | 4 | 1 |
| (C) | 4 | 1 | 2 | 3 |
| (D) | 2 | 3 | 1 | 4 |

68. రాజకీయ ప్రసార దృక్పథము తన ప్రాథమిక అ... లేదా దృక్పథము కొరకు ఎక్కువగా ఆధారపడే శాస్త్రమ...

(A) నానో టెక్నాలజీ
(B) ఫిజిక్స్
(C) ఎలెక్ట్రానిక్స్
(D) సైబర్‌నెటిక్స్

69. ఈ క్రింది వాటిలో ఏది భారతదేశ ప్రణాళికా సంఘం విధి కాదు ?

(A) ప్రణాళిక రూపొందించటం
(B) ప్రణాళిక ప్రగతిని సమీక్షించటం
(C) అభివృద్ధి ప్రణాళికలను అమలు చేయటం
(D) విధాన మరియు పాలనాపరమైన అంశాలపై సూచనలు చేయటం

70. "నవ్యమానవతావాద భావన"( డాక్ట్రిన్ ఆఫ్ రాడికల్ హ్యూమనిజమ్) (లేదా " నూతన మానవతా భావవాదన") ప్రతిపాదించినది

(A) మార్క్సిజాన్ని తిరగదోడుట (రివిజన్)
(B) గాంధీ భావాలను పునఃశ్చరణ చేయటం
(C) మానవ కార్యకలాపాలకు మనిషిని కేంద్ర బిందువుగా చేయటం
(D) పైవి ఏదీ కాదు

71. I వ పట్టికలోని అంశాలను II వ పట్టికలోని అంశాలతో జత పరచండి. దీనికై సరియైన కోడును ఎన్నుకొనుము.

| I వ పట్టిక | II వ పట్టిక |
|---|---|
| I. జె.పి. నారాయణ్ | 1. ధర్మకర్తృత్వము |
| II. గాంధీ | 2. సామాజిక న్యాయం |
| III. డా.బి. ఆర్. అంబేద్కర్ | 3. నవ్య మానవతా వాదం (రాడికల్ హ్యూమనిజం) |
| IV. యమ్.యన్. రాయ్ | 4. సంపూర్ణ విప్లవం |

కోడ్స్ :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 4 | 3 | 2 |
| (B) | 3 | 2 | 4 | 1 |
| (C) | 4 | 1 | 2 | 3 |
| (D) | 2 | 3 | 1 | 4 |

StudentBounty.com

**(72-75) :** Read the passage below and answer the questions based on your understanding of the passage.

You must know there are two ways of contesting, the one by the law, the other by force; the first method is proper to men, the second to beasts; but because the first is frequently not sufficient, it is necessary to have recourse to the second. Therefore it is necessary for a prince to understand how to avail himself of the beast and the man... A prince, therefore, being compelled knowingly to adopt the beast, ought to choose the fox and the lion; because the lion cannot defend himself against snares and the fox cannot defend himself against wolves. Therefore, it is necessary to be a fox to discover the snares and a lion to terrify the wolves. Those who rely simply on the lion do not understand what they are about. Therefore a wise lord cannot, nor ought he to, keep faith when such observance may be turned against him, and when the reasons that caused him to pledge it exist no longer. If men were entirely good this precept would not hold, but because they are bad, and will not keep faith with you, you too are not bound to observe it with them.

ఈ ప్యాసేజ్ చదివి మీ అవగాహన ఆధారంగా ప్ర **(72-75)** సమాధానం ఇవ్వండి

పోరాడటానికి (contesting) రెండు పద్ధతులు ఉన్నాయని నువ్వు తెలుసుకోవాలి. ఒక పద్ధతి చట్టప్రకారం పోరాడటం. రెండవపద్ధతి బలం ప్రయోగించి పోరాడటం. మొదటి పద్ధతి మనుషులకు తగిన పద్ధతి. రెండవది మృగాలకు తగిన పద్ధతి కాని ప్రతిసారి మొదటి పద్ధతి ఉపయోగపడదు కాబట్టి. రెండవ పద్ధతిని ఆశ్రయించాల్సిన అవసరం వస్తున్నది. కాబట్టి రాజు (ప్రిన్స్) మానవుల పద్ధతిని మరియు మృగాల పద్ధతిని ఏవిధంగా ఉపయోగంచుకోవాలో అర్థం చేసుకోవాలి... రాజు మృగాల పద్ధతిని అనుసరించవలసిన బలవత్కార పరిస్థితి వస్తుంది కాబట్టి అతను నక్క పద్ధతిని మరియు సింహం పద్ధతిని ఎంపిక చేసుకోవలసి ఉంటుంది. ఎందుకంటే సింహం బోను బారి నుంచి మరియు వల బారి నుంచి తనను తాను రక్షించుకోలేదు. కాబట్టి బోనులు ఎక్కడ ఉన్నాయో, వలలు ఎక్కడ ఉన్నాయో, కనుగొనటానికి నక్కలాగా ఉండాలి. సింహం లక్షణాలపైనే ఆధారపడినవారు తమకి ఏమి జరుగుతుందో అర్థం చేసుకోలేరు కాబట్టి తెలివైన రాజు తాను అమలు చేస్తున్న పద్ధతి తనకే ప్రమాదకారిగా తయారైనప్పుడు ఆ పద్దతిని ఇంకా ఏ మాత్రం విశ్వసించలేడు. విశ్వసించకూడదు ఆ విధమైన పద్ధతిని నమ్మటానికి దారితీసిన కారణాలు కూడా ఇంకా ఏ మాత్రము కొనసాగలేవు. మనుషులు పూర్తిగా మంచివారైనప్పుడు పై అవగాహనా అవసరం లేదు, కానివారు చెడ్డవారు కాబట్టి, వారు రాజు పై విశ్వాసము ఉంచరు కాబట్టి రాజుకూడా వారిపట్ల విశ్వాసము కలిగి ఉండవలసిన అవసరం లేదు. కాబట్టి నేను పేర్కొన్న మంచి లక్షణాలు అన్నింటినీ రాజు కలిగి ఉండవలసిన అవసరంలేదు అయితే తప్పనిసరిగా ఆ మంచి లక్షణాలన్నీ కలిగ ఉన్నట్లుగా కనిపించాలి. నేను

StudentBounty.com

Therefore it is unnecessary for a prince to have all the good qualities I have enumerated, but it is very necessary to appear to have them. And I shall dare to say this also that to have them and always to observe them is injurious, and that to appear to have them is useful; to appear merciful, faithful, humane, religious upright and to be so, but with a mind so framed that should you require not to be so, you may be able and know how to change to the opposite.

And you have to understand this, that a prince, especially a new one, cannot observe all those things for which men are esteemed, being often forced, in order to maintain the state, to act contrary to fidelity, friendship, humanity, and religion. Therefore it is necessary for him to have a mind ready to turn itself accordingly as the winds and variations of fortune force it, yet, as I have said above, not to diverge from the good if he can avoid doing so, but, if compelled, then to know how to set about it.

**72.** Which are the ways of contesting ?

(A) by the law, by force

(B) by obedience, by opposition

(C) by manipulation, by appeasing

(D) by maneouring, by deceiving

పేర్కొన్న మంచి లక్షణాలన్నీ కలిగి ఉండటం, అనుసరించటం నష్టదాయకం. ఆమంచి లక్షణాలు ఉన్నట్లు కనిపించటం ఉపయోగకరమని చెప్పటానికి నేను సాహసిస్తున్నాను. కరుణకలవాడిగా, నమ్మకం కలవాడిగా, మానవత్వంఉన్నవాడిగా, మతవిశ్వాసం ఉన్న వాడిగా, నిజాయితీ కలవాడిలాగా కనిపిస్తూ ; అలా ఉండవలసిన అవసరంలేదన్న మనస్తత్వం కలవాడివి అయితే, పూర్తిగా వ్యతి రేక పద్ధతిలోకి మారటం ఎలాగో తెలుసుకోగలవు,మారగలవు నువ్వు అర్థం చేసుకోవాల్సింది ఏమిటంటే ఒకరాజు, ముఖ్యంగా కొత్తగా రాజు అయిన వ్యక్తి మంచి వ్యక్తిగాఉండటానికి అవసరమైన లక్షణాలను అనుసరించలేడు. రాజ్యాన్ని నిలబెట్టు కోవటం కోసం విశ్వాసానికి, స్నేహానికి, మానవత్వానికి, మతానికి వ్యతిరేకంగా ఉండవలసిన బలవత్కర పరిస్థితి ఏర్పడుతుంది. పరిస్థితులకు అనుగుణంగా, లాభనుగుణంగా మారగల మనస్సును కలిగి ఉండటం రాజుకు తప్పనిసరి, నేను పైన చెప్పినట్లుగా వీలైతే లేదా చేతనైతే మంచినుండి దూరంగా జరగకూడదు, కాని అవసరమైతే లేక పరిస్థితులు ఒత్తిడి చేస్తే దాని నుండి దూరంగా జరగటం ఎలాగో తెలుసుకొని ఉండాలి.

**72.** పోరాడటానికి మార్గాలు (పద్ధతులు) ఏమిటి ?

(A) చట్టంప్రకారం పోరాడటం, బలం ప్రయోగించి పోరాడటం

(B) అణకువగా ఉండి పోరాడటం ప్రతి పక్షంలో ఉండి పోరాడటం

(C) మోసంచేసి పోరాడటం(by manipulation) తృప్తి పరిచి పోరాడటం

(D) పరిస్థితులను అనుకూలంగా మార్చి పోరాడటం, మోసం చేసి పోరాడటం

StudentBounty.com

StudentBounty.com

73. What a Prince should choose when he has to adopt the beast ?

(A) The fox and the wolves

(B) The fox and the lion

(C) The beast and the man

(D) The wolves and the lion

74. What is the new Prince compelled to do to maintain the State ?

I. Act contrary to friendship and humanity.

II. To Act contrary to fidelity and religion.

III. To appear merciful and humane.

IV. To appear faithful and upright.

(A) I, II and III are correct

(B) II and III are correct

(C) I and II are correct

(D) I and IV are correct

75. What title could be given to this passage ?

(A) On Success in Election

(B) On Success in War

(C) On Success in Politics

(D) The Qualifications for New Prince

73. ఎంపిక చేసుకోవలసి వచ్చినప్పుడు రాజు ఏ పద్ధతిని చేసుకోవాలి ?

(A) నక్క మరియు తోడేళ్ళ పద్ధతి

(B) నక్క మరియు సింహం పద్ధతి

(C) మృగము మరియు మనిషి పద్ధతి

(D) తోడేళ్ళు మరియు సింహం పద్ధతి

74. రాజ్యాన్ని నిల బెట్టుకోవటానికి క్రొత్తరాజు ఏమిచేయవలసి వస్తుంది ?

I. స్నేహానికి, మానవత్వానికి వ్యతిరేకంగా పనిచేయ వలసి వస్తుంది

II. విశ్వాసానికి, మతానికి వ్యతిరేకంగా పనిచేయవలసి వస్తుంది.

III. దయగలవాడిగా, మానవత్వం ఉన్నవాడి గా కనిపించవలసి వస్తుంది.

IV. నమ్మకస్తునిగా ,నిజాయితీ కలవాడిగా కనుపించవలసి వస్తుంది

(A) I, II మరియు III సరియైనవి

(B) II మరియు III సరియైనవి

(C) I మరియు II సరియైనవి

(D) I మరియు IV సరియైనవి

75. ఈ పాసేజ్‌కి ఏ శీర్షికను ఇవ్వవచ్చు ?

(A) ఎన్నికలలో విజయం పై

(B) యుద్ధంలో విజయం పై

(C) రాజకీయాలలో విజయం పై

(D) నూతనరాజు యొక్క లక్షణాలు.

Space for Rough Work

StudentBounty.com